క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి



చూచుకొండలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ చేస్తున్న సర్పంచ్ తదితరులు

మునగపాక: ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని చూచుకొండ సర్పంచ్ దొడ్డి సూర ప్పారావు సూచించారు. మండలంలోని చూచు కొండలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ, 30 రకాల విత్తనాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో పంటల సాగు చేపట్టడం ద్వారా మేలు జరుగుతుం దన్నారు. రసాయనిక ఎరువులకు స్వస్తి పలికి సేంద్రియ పద్ధతిలో పంటల సాగు నిర్వహించా లన్నారు. తద్వారా మంచి ఫలితాలు సాధించ వచ్చని చెప్పారు. వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేంద్రీయ పద్ధతిలో ఫలితాలు సాధిస్తున్న రైతులను అభినం దించారు. ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, యూనిట్ ఇన్‌చార్జి సతీష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా వాడ్రాపల్లి ఆవను తీర్చిదిద్దుదాం



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక: వాడ్రాపల్లి ఆవను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహక రించాలని సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలోని వాడ్రాపల్లి ఆవ అభివృద్ధికి సంబంధించి బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడవలు నడుపుకోవడానికి, చేపలు పట్టడానికి, టూరిజం ద్వారా వచ్చే ఆదాయంతో ఆవను పర్యాటకంగా అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పర్యాటక కేంద్రంగా వాడ్రాపల్లి పేరుగాంచడం ద్వారా స్థానికులకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఆమోదం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణరావు, నూకప్పారావు, శేషు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ డీఈగా సురేష్‌కుమార్



బాధ్యతలు స్వీకరిస్తున్న సురేష్ కుమార్

పాయకరావుపేట: నీటి పారుదల శాఖ డీఈగా ఎం.వి.సురేష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఏఈ కె.శ్రీరామమూర్తి తెలిపారు. ఇంతవరకు ఇక్కడ డీఈగా పనిచేసిన ఎస్.జగదీశ్వరరావు పదవీ విరమణ చేసినట్లు చెప్పారు. సురేష్‌కుమార్ శ్రీకాకుళం నుంచి పదోన్నతిపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించారన్నారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



వెంకన్నకు అభిషేకం చేస్తున్న అర్చకుడు

యలమంచిలి రూరల్: మండలంలోని ములకలాపల్లి మైహోమ్ సిమెంట్ పరిశ్రమలో నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ప్రతి ఏటా ఇక్కడ పరిశ్రమ క్వార్టర్స్‌లో ఉన్న వ్యూహ లక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఈ నెల 20 నుంచి శాస్త్రోక్తంగా వేడుకలు జరిపారు. చివరి రోజు స్వామివారికి చక్రస్నానం వేద మంత్రోచ్చారణల మధ్య పూర్తి చేశారు. ముందుగా వెంకన్నకు 108 కలశాలతో మైహోమ్ గ్రూప్ సంస్థల అధినేత జూపల్లి రామేశ్వరరావు దంపతులు అభిషేకం నిర్వహించారు. కర్మాగారం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

అనకాపల్లి టౌన్: పట్టణంలోని విద్యుత్ నగర్‌కు చెందిన ఐలాల మనీషా అనే యువతి అదృశ్యమైంది. పట్టణ సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. బుధవారం ఉదయం మనీషా పెళ్లి జరగాల్సి ఉండగా.. మంగళవారం రాత్రి నుంచి ఇంట్లో కనిపించకుండా పోయిందని ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఆణిముత్యాలు

- పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా
- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మార్కులు
- అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన 2024–25 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లోని విద్యార్థులు సత్తా చాటారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల్లాల్లో చదువుకున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి, సంతోషం హ్యక్తం చేశారు.

యలమంచిలి 93.85 శాతం



పి సౌగంధిక, 589/600



కె మానస 576/600



డి.వైష్ణవి 580/600

యలమంచిలి రూరల్: పదో తరగతి ఫలితాల్లో యలమంచిలి పట్టణం, మండలంలో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. మండలంలో 1,069 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 996 మంది పాసయ్యారని ఎంఈవో వి.మీనాక్షి తెలిపారు. 93.85 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు. యలమంచిలి జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పి.సౌగంధిక 589/600 మార్కులు, డి.వైష్ణవి 580/600, పి.భవ్యశ్రీ 577/600, పి.వి.డి.వైష్ణవి 574/600, లక్ష్మీవర్థిని 574/600 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ పాఠశాల నుంచి పరీక్షలు రాసిన 147 మందిలో 134 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయిని వి.వి.హిమబిందు చెప్పారు. 91 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు.

- పులపర్తి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి.లక్ష్మి 584/600 మార్కులు, ఏటికొప్పాక పాఠశాల విద్యార్థినులు ఎస్.కావ్య 577/600, ఎస్.స్వాతి 577/600 మార్కులు సాధించినట్టు ఎంఈవో మీనాక్షి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 89 శాతం ఉత్తీర్ణత వచ్చిందని వెల్లడించారు. జంపపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.మానస 576/600 ,అజయ్ 575/600, పి.నిహారిక 559/600 మార్కులు సాధించినట్టు హెచ్‌ఎం శాస్త్రి తెలిపారు.

భాష్యం జయకేతనం

యలమంచిలి రూరల్: యలమంచిలి భాష్యం స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. పి అభిశ్రీకరి 594/600 మార్కులు సాధించినట్టు భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇన్‌చార్జి ఆంజనేయులు మీడియాకు తెలిపారు. కె.హేమల్ 592/600, ఎ.దుర్గాప్రసాద్ 592/600, కె.దీక్షిక ప్రసన్న 592/600, వి.రేవతి 590/600 మార్కులు సాధించారన్నారు. 31 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారని, గణితంలో 54 మందికి 100 శాతం మార్కులు వచ్చాయని చెప్పారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.



పి అభిశ్రీకరి, 594/600

కోటవురట్ల మండలం నూరు శాతం



ఎస్.జాహ్నవి, 589/600



లాలం ఇందు, 586/600



టి.జయశ్రీ 580/600

కోటవురట్ల: కోటవురట్ల జెడ్పీ బాలికోన్నత పాఠశాల, పాములవాక జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. జల్లూరు జెడ్పీ హైస్కూల్ 97.7, కె.వెంకటాపురం జెడ్పీ హైస్కూల్ 93, కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 93.75 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కోటవురట్ల జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎస్.జాహ్నవి 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. జల్లూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లాలం ఇందు 586 మార్కులతో ద్వితీయ స్థానం, కోటవురట్ల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన టి.జయశ్రీ 580 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మండల టాపర్లను ఎంఈవోలు రామారావు, శ్రీజోష్‌తోపాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

మునగపాక మండలం 83 శాతం



జి.రేణుక, 579/600



మహిషా మహాలక్ష్మి, 569/600



మునగపాక మండల టాపర్ లక్ష్మీగణేష్‌కు స్వీట్ తినిపిస్తున్న పీఎంసీ చైర్మన్ సూర్యచంద్రరావు, ఉపాధ్యాయులు

మునగపాక: మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుకున్న ఆడారి లక్ష్మీగణేష్ 586/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మునగపాక మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రైవేటు స్కూళ్ల నుంచి 552 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 460 మంది ఉత్తీర్ణులయ్యారు. 92 మంది ఫెయిలైయినట్లు ఎంఈవో వేణుగోపాలరావు తెలిపారు. 83 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు చెప్పారు. స్థానిక ప్రియదర్శిని పబ్లిక్ స్కూల్‌కు చెందిన పి.ప్రేరణ 583/600 మార్కులతో ద్వితీయ స్థానం, మునగపాక హైస్కూల్‌కు చెందిన జి.రేణుక 579/600 మార్కులతో తృతీయ స్థానంలో సాధించారు.



జి.గీతిక 568/600

మండల టాపర్ ఆడారి లక్ష్మీగణేష్

మండల టాపర్ లక్ష్మీగణేష్‌కు పీఎంసీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు, పలువురు ఉపాధ్యాయులు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తోటాడ హైస్కూల్‌లో బొడ్డేడ మహిషా మహాలక్ష్మి 569/600, పాటిపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన జి.గీతిక 568/600, నాగులాపల్లి హైస్కూల్‌లో బి.భవ్య 574/600, గణపర్తి హైస్కూల్‌లో చదరం త్రిష 559/600, తిమ్మరాజుపేట హైస్కూల్‌లో ఎస్.ఆదిత్య 555/600, వాడ్రాపల్లి హైస్కూల్‌లో కె.ఎస్.జి.ప్రసన్న 518/600 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈవో, పీఎంసీ చైర్మన్ తదితరులు అభినందించారు.

నక్కపల్లి మండలం 72 శాతం

నక్కపల్లి: పదో తరగతి ఫలితాల్లో నక్కపల్లి మండలం 72 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో కేజీబీ, గురుకులం, ఒక ప్రైవేట్ స్కూల్‌తో కలిపి 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్నాయి. మొత్తం 960 మంది విద్యార్థులకు గాను 956 మంది పరీక్షలు రాశారు. వీరిలో 693 మంది ఉత్తీర్ణులు కాగా.. 263 మంది ఫెయిలయ్యారు. 463 మంది ఫస్ట్ క్లాస్‌లో, 144 మంది సెకెండ్ క్లాస్‌లో, 78 మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు.

మండల టాపర్ విద్యాసాగర్

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యాసాగర్ 588/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. పేద కుటుంబానికి చెందిన విద్యాసాగర్ మండలంలోనే మొదటి ర్యాంకు సాధించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన నాగస్వాతి 577/600 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. వేంపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన గున్నెమ్మ 577/600 మార్కులు, డీఎల్ పురానికి చెందిన స్వామి 557/600 మార్కులు సాధించారు.

- అతి తక్కువ మంది విద్యార్థులు కలిగిన దేవవరం జెడ్పీ హైస్కూల్ ఈగల దుర్గ 541/600, గంటా భార్గవి 497/600, అయితి జ్యోత్స్న 495/600, బందుల జాన్ 495/600 మార్కులతో ప్రతిభ చూపారు.



విద్యాసాగర్, 588/600



నాగస్వాతి, 577/600

- ఉద్దండపురం పాఠశాల నుంచి 43 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 38 మంది, చినదొడ్డిగల్లులో 56 మంది పరీక్ష రాయగా.. 48 మంది, వేంపాడు పాఠశాలలో 108కి గాను 95 మంది, గొడిచర్ల పాఠశాలలో 145 మందికి గానూ 105 మంది ఉత్తీర్ణులయ్యారు. నక్కపల్లి గురుకుల పాఠశాలలో 74 మందికి గానూ 67 మంది, దేవవరం పాఠశాలలో 27 మందికి 23 మంది, డీఎల్ పురం పాఠశాలలో 61 మందికి 48 మంది, నక్కపల్లి కేజీబీవీలో 34 మందికి 31 మంది, రాజయ్యపేటలో 50 మందికి 23 మంది, నక్కపల్లి బాలికల పాఠశాలలో 90 మందికి 67 మంది, జానకయ్యపేట పాఠశాలలో 91 మందికి 44 మంది, పెదబోదిగల్లం పాఠశాలలో 23 మందికి 16 మంది, నక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 121 మందికి 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

అచ్యుతాపురం మండలం 92 శాతం



ఎల్.ధరణి, 592/600

అచ్యుతాపురం రూరల్: టెన్త్ ఫలితాల్లో మండలంలో 92 శాతం ఉత్తీర్ణతతో బాలికలు మొదటి స్థానంలో నిలిచారు. మండలంలో 402 మంది బాలురుకు 362 మంది, 498 మంది బాలికలకు 460 మంది ఉత్తీర్ణులయ్యారు. అచ్యుతాపురం సెంటర్‌లోని శ్రీ భవానీ విద్యానికేతన్ విద్యార్థిని కామిరెడ్డి యఘ్నశ్రీ 594/600 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. స్థానిక ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సియల్ పాఠశాల(బాలికలు) విద్యార్థిని కోసూరి మౌనిక 593/600 మార్కులతో ద్వితీయ స్థానం, శ్రీ భవానీ విద్యానికేతన్ విద్యార్థిని ఎల్.ధరణి 592/600 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.



594 మార్కులు సాధించిన యఘ్నశ్రీని అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

ఎస్.రాయవరం మండలం 93.65 శాతం

ఎస్.రాయవరం: పదో తరగతి ఫలితాల్లో ఎస్.రాయవరం మండల విద్యార్థులు 93.65 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. లింగరాజుపాలెం మహాత్మా గాంధీ జ్యోతీరావు పూలే పాఠశాల విద్యార్థిని పి.కార్తీక 588/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాల నుంచి ఇ.ఎన్.వి.ఎస్.పల్లవి 587/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. సైతారుపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.అనుష్క, ఎస్.రాయవరం హైస్కూల్ విద్యార్థిని టి.జాహ్నవి సమానంగా 586/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. తిమ్మాపురం కస్తూరీబా, లింగరాజుపాలెం జ్యోతీరావు పూలే, ఎస్.రాయవరం బాలికల ఉన్నత పాఠశాల, లింగరాజుపాలెం, ఉప్పరాపల్లి హైస్కూళ్లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.



పి.కార్తీక, 588/600



ఇ.ఎన్.వి.ఎస్.పల్లవి, 587/600



టి.జాహ్నవి, 586/600



జి.అనుష్క, 586/600

పాయకరావుపేట మండలం 80 శాతం



గట్టెం ధనలక్ష్మి, 580/600



షేక్ ఆయేషా, 580/600



పులి తనూశ్రీ, 574/600



కర్రి భావన, 570/600

పాయకరావుపేట: మండలంలో 80 శాతం మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులైనట్లు మండల విద్యా శాఖ అధికారి కె.ఎన్.గాంధీ తెలిపారు. మొత్తం 1,291 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 1,039 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో గుంటపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని గట్టెం ధనలక్ష్మి 580/600, పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ ఆయేషా 580/600 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు ఎంఈవో చెప్పారు. మంగవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని పులి తనూశ్రీ 574 మార్కులతో రెండో స్థానం, సత్యవరం పాఠశాల విద్యార్థిని కర్రి భావన 570 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు.

రాంబిల్లి మండలం 93 శాతం

రాంబిల్లి(అచ్యుతాపురం): రాంబిల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచారని ఎంఈవో సూర్యారావు తెలిపారు. మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో 414 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 385 మంది పాసై.. మండల వ్యాప్తంగా 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాంబిల్లి కేజీబీవీ, కొత్తూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. కలవాపల్లి ఉన్నత పాఠశాలలో 86 శాతం, మూలజంప 95 శాతం, లాలం కోడూరు 93 శాతం, కొత్తపట్నం 95 శాతం, దిమిలి 86 శాతం, పంచధార్ల 93 శాతం, రాంబిల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు 92 శాతం పాసయ్యారు.

మండల టాపర్ జశ్వంత్

రాంబిల్లి మండలంలోని పంచధార్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన ఎ.జశ్వంత్ 587/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. కలవలాపల్లి ఉన్నత పాఠశాలలో దుర్గాభవాని 540/600, రాంబిల్లి కేజీబీవీలో మౌనిక 543/600, మూలజంప పాఠశాలలో వి.జయ 531/600, కొత్తూరు జెడ్పీ పాఠశాలలో దీపిక 521/600, లాలం కోడూరు పాఠశాలలో నిఖిల్‌రాజ్ 541/600, కొత్తపట్నం జెడ్పీ పాఠశాలలో శివ 559/600, దిమిలి పాఠశాలలో హారిక 569/600, రాంబిల్లి పాఠశాలలో స్నేహాంజలి 578/600 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు.



రాంబిల్లి మండల టాపర్ అల్లు జశ్వంత్‌ను అభినందిస్తున్న హెచ్ఎం మూర్తి

ప్రైవేట్ స్కూళ్లల్లో నూరు శాతం..

రాంబిల్లి మండలంలోని 5 ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. శ్రీ విద్య, రవీంద్ర, లోటస్, గ్రేస్, బీసీటీ పాఠశాలలకు చెందిన 142 మంది పరీక్షలకు హాజరు కాగా.. అందరూ పాసయ్యారు.

ధర్మారావు మాస్టారి సేవలు అమోఘం

ఎస్.రాయవరం: ఉద్యోగ బాధ్యతల్లో చేసిన పనులే కీర్తిప్రతిష్టలు తెచ్చిపెడతాయని యలమంచిలి డిప్యూటీ డీఈవో పి.అప్పారావు అన్నారు. గుర్రాజుపేట యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.కె.ఎల్.ఎన్.ధర్మారావు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న సందర్భంగా బుధవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. గురువారం నుంచి వేసవి సెలవులు కావడంతో ఉపాధ్యాయులు ముందుగా ధర్మారావు మాస్టారు దంపతులను సత్కరించి శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. మాస్టారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ కురందాసు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



ధర్మారావు మాస్టారు దంపతులను సత్కరిస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు, ఉపాధ్యాయులు

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

అనకాపల్లి టౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గూడ్స్ రోడ్, కోట్ని వీధి, వాటర్ ట్యాంక్ ఏరియా, ఆమంచి వారి వీధి, వేల్పుల వీధి, నరసింగరావు పేట, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వీధి, చవితిని వీధి, జార్జి క్లబ్ ఏరియా, జీవీ కోటేశ్వరరావు వీధి, ఎల్ఎస్ నగర్, గొల్లవీధి, పిల్లావారి వీధి, యర్రావారి వీధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు

ఎస్.రాయవరం: ప్రభుత్వ భూములు, గోర్జిలు, చెరువు గట్లను ఆక్రమిస్తే సహించేది లేదని తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ హెచ్చరించారు. గ్రామంలోని చెరువు గట్టు ఆక్రమణపై జల వనరుల శాఖ అధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 41లోని సుమారు 7.12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు సుమారు 100 ఏళ్లకు పైగా ఆయకట్టు రైతులకు సాగు నీరందిస్తోందని, అటువంటి చెరువుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పటికే రెండు దఫాలు ఆక్రమించి చెరువు గర్భం పాడు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నంబర్లు 8, 15, 23, 26, 30 గల గోర్జి ద్వారా చెరువుకు నీరు వచ్చేదని, ఇప్పుడు అది కూడా ఆక్రమణలకు గురకావస్తోందని చెప్పారు. ఆక్రమణల్లో భాగంగా మట్టి తవ్వినప్పుడు పొలాలు లోతట్టు ప్రాంతాలుగా మారడంతో ముంపునకు గురవుతున్నాయన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు రాతపూర్వ ఫిర్యాదు చేస్తున్నట్టు చెప్పారు. అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి రైతుల సాగుయోగ్యాన్ని కాపాడాలని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, మండల నాయకులు, ప్రజలు

అచ్యుతాపురం రూరల్: కశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బుధవారం మండల కేంద్రం అచ్యుతాపురంలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. 28 మందిని ఉగ్రవాదులు హతమార్చడాన్ని విజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి భూమిపూజ

మాడుగుల రూరల్: వీరనారాయణంలో పరదేశమ్మ, ముత్యమాంబ అమ్మవార్ల ఆలయాల నిర్మాణానికి గ్రామస్తులు బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని దాసరి, శిలపరశెట్టి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపుకొండ అప్పారావు, పర్రె ముత్యాలనాయుడు, దాసరి అచ్యుతరావు, శరగడం ఆదియ్యమ్మ, తూరిబిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు